# పొడుపు

తూర్పున తెల్లని రేఖలు బాగా విచ్చుకోకముందే మా కిట్టిగాడు నిద్రమంచంమీద నుంచి కుందేలు పిల్లలా లేచాడు. వాడు లేవడమే కాకుండా ఇంట్లో అందర్నీ లేపాడు. నాలుగేళ్ళ చెల్లిల్ని కూడా కాళ్ళుతట్టి మరీ లేపాడు.

ఏమిట్రా ఈ హడావుడి!" అన్నాను నేను సిగిరెట్టు వెలిగిస్తూ.

ఇవ్వాళ ఆగస్టు పదిహేను గదన్నయ్యా! మన దేశానికి స్వరాజ్యం వచ్చిన రోజు. మా స్కూల్లో జెండాఎత్తి పిల్లలందరకూ బోలెడు పంచదార బిళ్ళలు పంచిపెడతారు. మా మాష్టారు అందర్నీ కొత్త బట్టలు వేసుకొని, ఉదయం ఏడుగంటలకే రమ్మన్నారు" అన్నాడు కిట్టిగాడు. వాడి మొహంలో సూర్యోదయంలాటి ఉత్సాహం వెల్లివిరుస్తోంది,

కిట్టిగాడంటే మా బాబాయికొడుకు, ఆరేళ్ళ వయస్సు; ఎలిమెంటరీ స్కూల్లో రెండో తరగతి చదువుతున్నాడు. అప్పుడే వాడికంత దేశభక్తి పట్టుపడిందంటే నాకు ఆశ్చర్యం కలుగక పోలేదు. కాని వాడి హడావుడీ, ఉత్సాహము, ఊళ్లో

నేను కేవలం స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో పిల్లలకు స్కూళ్లల్లో పంచిపెట్టే పంచదార బిళ్ళల్ని గురించే నాకు తెలుసు కున్నప్పుడు నా మనస్సు ఉస్సురుమన్నది.

కిట్టిగాడు త్వరత్వరగా మొహం కడుక్కొని, పాలు త్రాగి, జాళ్ళమ్మ చేత పొయ్యిమీద వేడినీళ్ళు పోయించుకొని, స్నానం చేసి, కొత్త బట్టలు ధరించాడు, వాడు చెల్లెలితో చెబుతుండగా విన్నాను.

"సరళా! నీకు మూడు పంచదార బిళ్ళలు తెచ్చి పెడతాను. మొత్తం నాలుగు బిళ్ళలిస్తారు. ఒకటి నేను తిని, మిగతా మూడు నీకు తెచ్చి పెడతాను ఏం?

సరళ తల ఆడించింది ఆశగా.

కిట్టిగాడు "భరతమాతకు జై" అంటూ స్కూలుకు పరుగెత్తుకెళ్ళాడు.

ఇంటిదగ్గర వాడి చెల్లెలు సరళ వాడికోసం కళ్ళల్లో దీపాలు వెలిగించుకొని ఎదురు చూస్తుంది.

ఎనిమిదిగంటలకు నేను పడక కుర్చీలో పడుకొని ఆనాటి దినపత్రికను చదువుకుంటూ వుండగా సరళ ఒక్క కేక పెట్టింది "అన్నయ్య వచ్చాడు."

కిట్టిగాడు బిక్కమొహంతో అడుగులో అడుగు వేసు కుంటూ ఇంట్లో ప్రవేశించాడు. సూర్యోదయం లాంటి వాడిమోహంపైన మబ్బులు అంత హఠాత్తుగా, గాఢంగా

ఎందుకు క్రమ్మాయని ఆశ్చర్యంగా వాడికేసి చూశాను. సరళ వాడిచూట్టూ చేరి, "అన్నయ్యా! నాకు బిళ్ళలు పెట్టవూ!" అంటోంది.

వాడు మూసివున్న గుప్పెట తెరిచాడు. నిప్పురవ్వలాంటి ఉత్సాహం నీరుకారిపోయి నట్లుగా, వాడిచేతిలోవున్న ఎర్రటి పంచదారబిళ్ళ నిరుకారిపోతోంది.

"ఓసి! ఇదేనా!" అన్నది సరళ మొహంచిట్లించి.

కిట్టిగాడి మొహం నల్లేరుపై నాపరాయి పడ్డట్టయింది. ఎక్కడలేని అవమానం వాడి మొహంలో గూడు కట్టుకుంది.

"ఏంరా! పంచదారబిళ్ళలు పంచిపెట్టలేదూ!" అన్నాను.

వాడి మొహంలో ఏడ్పు ఒక్కటే తక్కువకాగా, మొహం కాళీ తీర్థపు చెంబంత్తైంది.

ఒక్కటే బిళ్ళయిచ్చారు మా హెడ్ మాస్టరుగారు. పెద్ద ఉపన్యాసం చెప్పారు. దేశండబ్బులేక బాధపడుతోందట. పండుగలకు, పబ్బాలకు వృధాగా ఖర్చుచేయరాదట. అందరూ పొదుపు నేర్చుకుంటేగాని, దేశం బాగుపడదట అందుచే ఈ యేడు పిల్లలకు ఈ పండుగరోజు ఒక్కొక్కబిళ్ళ పంచిపెట్టారట" అన్నాడు కిట్టిగాడు, పడదోసుకొచ్చే దుఃఖాన్ని, అను మానాన్ని దిగమింగుకుంటూ.

"బాగా సేవుంది!" అన్నాను నిట్టూర్పు విడుస్తూ.

అంతలో "అచ్చమ్మగారూ!" అంటూ కేశవులు వచ్చాడు. వాడు ఎలిమెంటరీ స్కూల్లో ప్యూను. అప్పుడప్పుడు మా బాబాయిగారి ఇంటికి వస్తుంటాడు కూరా నారా కోసం.

"ఏంరా! ఈ యేడు స్కూల్లో ఆగస్టు 15 సందర్భంలో పిల్లలకు పొదుపు పేరుతో ఒక్కొక్క "పంచదార బిళ్ళ చొప్పున పంచిపెట్టారట గదా!" అన్నాను.

"మనవూరి హెడ్‌మాష్టరు సంగతి మీకు తెలియనిదేముంది బాబుగారూ! ఎంగిలి కూటికి ఆశపడే బాపతు. పొదుపు పేరుతో పాపం పసిపిల్లల నోళ్లుకొట్టి తన పిల్లల నోళ్ళు తియ్యబర్చాడు. రెండు డబ్బాలు పంచదార బిళ్లలు కొని, స్కూలు పేరున బిల్లు వ్రాయించి, ఒక డబ్బా పంచిపెట్టించి, ఇంకో డబ్బా తన ఇంటికి చేరవేయించాడు. నేనే ఆ రెండు డబ్బాలు హెడ్‌మాష్టరుగారి ఇంట్లో అప్పచెప్పి వస్తున్నాను. చూశారండి బాబూ! ఎంత అన్యాయమో!" అన్నాడు కేశవులు వాపోతూ.